

చిత్రకళా ఫిలింస్
కిలాడి బుల్లోడు
ఈస్ట్మన్ కలర్
నిర్మాత: నందమూరి సాంబశివరావు
దర్శకత్వం: నందమూరి రమేష్
ఫొటోగ్రఫీ: ఎస్. వెంకటరత్నం
సంగీతం: టి. చలపతిరావు

## : కథా సంగ్రహం :

అది కాకులు దూరని 'నాగలాపల్లి' అడవి. ఆ అడవి మార్గంలో అతివేగంగా దూసుకుపోతున్న ఒక మోటార్ సైకిల్. ఆ మోటార్ సైకిల్ మీద పోతున్న మిస్టర్ జాన్‌ను, హఠాతుగా చుట్టుముట్టి పట్టారు భూపాల్ రావు ముఠా. బంధించి జాన్ దగ్గరున్న ప్లాన్ లాక్కున్నారు. తీరా చూస్తే, అది వాళ్ళకు కావలసిన ప్లాన్‌లో సగభాగమే. మిగతాసగం ఎక్కడ? ఎక్కడో తెలుసుకునే ముందు, వాళ్లు ఉభయులూ ఒకపనికోసమే బయల్దేరినట్టు తేలింది. మరుక్షణం యిద్దరూ రాజీ పడ్డారు. ఆప్లాన్‌న్ని చేజిక్కించుకుంటే వచ్చే ఫలితాన్ని యిద్దరూ పంచుకోడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు.

సిటీలో చదువుకొంటున్న శేఖర్‌కు, వాళ్ళతాత పరంధామయ్యగారినుంచి అర్జంటు ఉత్తరం — శేఖర్ తండ్రి రామనాధం ఉండేచోటు తాలూకు పాన్ తీసుకుని తక్షణం రావల్సిందని, హుటా హుటిగా బయల్దేరాడు. ప్లేన్ ప్రయాణంలో ఓ తగాదాలమారి ఆడపిల్లతో అంమైన పరిచయం.

శేఖర్ తాతగారింటికి వెళ్ళాడు- షాక్. పరంధామయ్యను ఎవరో హత్యచేశారు! హంతకులకోసం వెతికాడు. హంతకులు తనకు దొరకలేదుగాని, తాను విమాన సుందరి చంద్రకు దొరికిపోయాడు అక్కడ తెలిసింది తన బ్రీఫ్ కేస్ పోగొట్టుకున్నట్టు. తన వస్తువుపోయి తానేడుస్తుంటే, ఆ చిన్నది శేఖర్‌కు వేరే దొంగతనం అంటగట్టి, తనతండ్రి పోలీస్ ఆఫీసర్ భీమారావుకు రిపోర్టు చేసింది.

శేఖర్, తన స్నేహితుడు పరంధామయ్య మనుమడే అని తెలుసుకున్న భీమారావ్, పరంధామయ్య మరణాన్నిగూర్చి విని ఎంతో విచారించాడు. శేఖర్‌ను వెంటబెట్టుకొని పరంధామయ్యయింటికి వెళ్లాడు. ఆశ్చర్యం చివరికి శేఖర్ మైండ్ చెడిందని తేలింది.

శేఖర్‌కు, తన 'బ్రీఫ్ కేస్' ఏమయిందీ అంతుపట్టలేదు. ఈ 'బ్రీఫ్ కేస్'ను మార్చినవాళ్ళెనా తనతాతనుచంపింది? తన తండ్రి ఉనికి తెలుసుకోడానికి, వాళ్ళెందు కంతగా తాపత్రయ పడుతున్నారు.

శేఖర్ మనసు కల్లోలమైపోయిండి. ఎవరితో చెప్పినా తన సెవ [illegible] అర్థంచెసుకోవడంలేదు. కోపం తాపంగా, తాపం పణ గీతాలాపంగా మారి, తనను ప్రేమించిన 'చంద్రి' ఒక్కతె తప్ప. ఆమెమాత్రం ఏం సాయపడ గలదు. ఆమె తండ్రి పోలీస్ ఆఫీసరే శేఖర్ మాటలు నమ్మడంలేదే? ఏమైనాసరే, ఆ గూండాలఅంతు తేల్చుకోవాలని, 'లవ్‌బర్డ్స్' హోటల్లో మకాం పెట్టాడు శేఖర్. మరుక్షణంనుంచీ, అనేక సంఘటనలు, ఎవరెవరో కొత్తవ్యక్తులు, వింతలూ, విశేషాలు__.

ఎవరా వ్యక్తులు? ఏమా వింతలు?

శేఖర్, వారిని ఎలా ప్రతిఘటించాడు?

ఆ గూండాల దేశద్రోహాన్ని ఎలా అరికట్టాడు?

శేఖర్‌తండ్రి రామనాధం ఎక్కడున్నాడు_
ఏమయ్యాడు?

తాత పరంధామయ్య మరణ రహస్యం ఏమిటి?

చిత్రవిచిత్రమైన సన్నివేశాలతో, చక్కని చిక్క సస్పెన్స్‌తో, హాయిని గొలిపే సంగీతంతో, మత్తెక్కి నృత్యాలతో కనువిందైన 'రంగుల చిత్రం' 'కిలాడీ బుల్లోడు' చూచి ఆనందించండి.

—o—

రచన : సి. నారాయణరెడ్డి

ఏయ్! ఏయ్! మాటు!
నాపేరు (నవ్వు) రీటా!
నీపేరేమిటో ?
రామూ! సోమూ! జానీ! నానీ!
రామూ! సోమూ! జానీ! నానీ
ఏయ్... ....నానీ!
ఏయ్! ఏయ్!
ఏదీ – చూడనీ ?
పుట్టుమచ్చ! బహుత్ అచ్ఛా!
పాలరాతి ఒంటిమీద
నీలి నీలి మచ్చ! బహుత్ అచ్ఛా!
హై – డోంటు బీ షై
ఇది ఒంటరి గది
అదీ మూగది

శేఖర్‌కు, తన 'బ్రీఫ్ కేస్' ఏమయిందీ అంత ఈ 'బ్రీఫ్ కేస్'ను మార్చినవాళ్ళైనా తనతాతన తన తండ్రి ఉనికి తెలుసుకోడానికి, వాళ్లెందు తాపత్రయ పడుతున్నారు.

శేఖర్ మనసు కల్లోలమైపోయింది. ఎవరితో తన వేదన అర్థంచేసుకోవడంలేదు. కోపం తాపం పణ గీతాలాపంగా మారి, తనను 'చంద్రి' ఒక్కతె తప్ప. ఆమెమాత్రం ఏం గలదు. ఆమె తండ్రి పోలీస్ ఆఫీసరే శేఖర్ నమ్ముడంలేదే? ఏమైనాసరే, ఆ గూండాలఅంత కోవాలని, 'లవ్‌బర్డ్స్' హోటల్లో మకాం శేఖర్. మరుక్షణంనుంచీ, అనేక సంఘటనలు, ఎ

# : పా ట లు :

— ० —

పల్లవి : హల్లో కిలాడి బుల్లి బాబూ !
ఎందుకో మగాడికింత సిగ్గు
వేసుకో మరొక్క చిన్నపెగ్గు
బలే బలే బలే బలే మజా
ఓ పైలా వాలా బుల్లి బాబూ

చరణం : ముద్దు పొంగుతుంది – మగువచెంతవుంది
పెదవి కలిపి కలిపి రుచులు చూడు–చూడు॥

చరణం వయసు కోడెనాగు
మనసు కొండవాగు
బుసలుకొడుతు విసురుతుంది చూడు॥

రచన : దాశరధి

పల్లవి–ఆమె నిన్నుచూసి యీ లోకంచూస్తే
అన్నివైపులా అందాలే–అందాలే అందాలే–
అందాలే॥

చరణం 1. – ఆమె : గాలితరగలో కైపుంది – పూలతీగలో
ఊపుంది
నిన్నా మొన్నా లేని సోయగం – కొమ్మ
కొమ్మలో కురికింది॥

చరణం 2. అతడు : పిల్లవాగులో విసురుంది – కన్నె
చూపులో కసివుంది
నిన్నా మొన్నా లేనిసోయగం–కన్నులముందే
మెరిసింది॥

చరణం 3. ఆమె : మనసు మనసులో కలిసింది – పెదవి
పెదవినే పిలిచింది
నిన్నా మొన్నా లేనిసోయగం – ఈజగమంతా
పెరిగింది

రచన : సి. నారాయణరెడ్డి

పల్లవి : ప్రతి పుట్టినరోజు పండుగకాదు
ప్రతిరేయి వెన్నెలకాదు
వలచినవాడే కలిసిననాడే
వనితకు పండుగరోజు
అదే అసలైన పుట్టినరోజు

చరణం 1. చెలికన్నుల లేఖలు చదువుకొని
తొలి వలపుల బాసలు తెలుసుకొని
వలచినవాడే పిలిచిననాడే
పెదవులు చిందును మధురిమలు
మదిలో మ్రోగును సరిగమలు

చరణం 2. – ఒకరేయి మురిపెం చాలదని
ఒకనాటితో అది తీరదని
వలచినవాడే – ఎరిగిననాడే
తరగక నిలుచును అనురాగం
కలలే పండును కలకాలం.

రచన : దాశరధి

అతడు : ఓ మైలాలీ డార్లింగ్
లెట్ మీ టెల్ యూ సంథింగ్
ఊఁ... ....ఊఁ
నీ బుగ్గలలో నిగనిగలాడే
సిగ్గు మొగ్గలే బ్లూమింగ్

ఆమె : ఓ మై రౌలీ డార్లింగ్
లెట్ మీ టెల్ యూ పంథింగ్
ఊఁ.... ....ఊఁ...
నీ కన్నులలో తళతళలాడే
చిలిపి తలపులే చార్మింగ్ ॥

అతడు : మురిపించే నీ అందం
వేసింది తొలిబంధం

ఆమె : పిలుపులలో తీయదనం
చిలికింది మకరందం

ఎంజాయ్ – ఊఁ !
ఎంజాయ్‌ది డ్రింక్ ॥రామూ॥
ఏయ్ ! ఏయ్ !
షెల్ ఫుష్ డాన్సు
రాదూ ? సర్వనా ?
నడుముపైన నీచేయి
నాజూగ్గా పెనవేయ్
అయ్ – డోంట్ బి సిల్లీ
ఎందుకు భయం ? ఎవరున్నారని ?
[illegible]
ఎంజాయ్ – ఊఁ !
ఎంజాయ్‌ది డ్రింక్ ॥రామూ॥

రచన : శ్రీ సీటూరి  పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : హే బాబ్బా ! ఓ ! బాబ్బా !
వాయించు దిల్ రుబా !
దీవానా ! ఓయ్ ! మస్తానా !
వెలిగించవోయ్ ! మోహాల మతాబా !

చరణం : అందరాని అందముంది–నాలోన !
జతకూడవోయి–నేటిరేయి–ఏదిఏమైనా !
చాలించవోయ్–ఘ[illegible]నా !
చెల్లించవోయ్ నజరానా !
నీరంగు చూసి–పొంగిపోయి–తెరగవస్తానా !

చరణం 2. : వన్నెలాడి చూపులోనె–వుంది కైజారు !
[illegible] బేజారు
నావయసు నైకే–పదహారు !
నా వలపేమో–సెలయేరు !
నీ [illegible]మ్ములు తిరిగిన–మగవారైనా–నెవకే పోలేరు

శుభం

## : సాంకేతిక వర్గము :

| | |
|---|---|
| కథ | ఆర్. కె. ధర్మరాజ్ |
| మాటలు | టి. పి. మహారధి |
| పాటలు | దాశరథి, సి. నారాయణరెడ్డి అండ్ వీటూరి. |
| సంగీతం | టి. చలపతిరావు |
| ప్లేబాక్ | యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జయదేవ్, పి. సుశీల, యస్. జానకి, యస్. ఆర్. ఈశ్వరి, అండ్ రమోలా |
| ఆర్ట్ | యస్. కృష్ణారావు |
| కెమెరా | యస్, వెంకటరత్నం - W. I. C. A. |
| ప్రాసెసింగ్ | జెమిని కలర్ లాబొరేటరి |
| సౌండ్ _ పాటలు రీ రికార్డింగ్ | వి. శివరాం బి. ఏ. బి. యస్. సి. |
| స్టిల్సు | వి. బి. సి మీనన్ |
| పబ్లిసిటీ ఆర్టిస్టు | ఈశ్వర్ |
| పబ్లిసిటి | తారకరామ ఎంటర్ ప్రైజర్స్ |
| ప్రెస్ రిలేషన్స్ | శ్రీకృష్ణ |
| ఎడిటర్ | జి. డి. జోషి |
| అసోసియేషన్ | జి. శివమూర్తి |

స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం

**నందమూరి రమేష్**

నిర్మాత

**నందమూరి సాంబశివరావు**

: న టీ న టు లు :

శోభన్‌బాబు, సత్యనారాయణ, ముక్కామల

రావి కొండలరావు, బాలకృష్ణ, ప్రభాకరరెడ్డి

జగ్గారావు, త్యాగరాజు, రాజబాబు

చంద్రకళ, జ్యోతిలక్ష్మి, విజయలలిత,

శివ మిస్, జయకుమారి, విజయశ్రీ,

ప్ర భా వ తి

: పంపిణీదారులు :

ఆంధ్ర : అపరాజిత ఫిలింస్






చిత్రకళా ఫిలింస్

# కిలాడీ బుల్లోడు

ఈస్ట్మన్ కలర్

నిర్మాత:
నందమూరి సాంబశివరా

దర్శకత్వం:
నందమూరి రమేష్

ఫోటోగ్రఫీ: ఎస్. వెంకటరత్నం

సంగీతం: టి. చలపతిరావు